ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 9 మే 2026 | ■ 11 పేజీలు

3



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి, కమీషన్ల కోసం కాళేశ్వరం వైపు మళ్లించిన ప్రాణహిత ప్రాజెక్టుకు పూర్వవైభవం తెస్తామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంత్రులు శుక్రవారం కౌటాల మండలం తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు రీ-డిజైనింగ్ పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని, కేవలం రూ. 25 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్ష కోట్లకు పెంచి రైతులకు మొండిచేయి చూపారని మంత్రులు ధ్వజమెత్తారు. "మహారాష్ట్ర ప్రభుత్వంతో నెలకొన్న అడ్డంకులను త్వరలోనే చర్చల ద్వారా పరిష్కరిస్తాం. ముంపు రైతులకు న్యాయం చేస్తాం. అతి తక్కువ ఖర్చుతో, గ్రావిటీ ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ప్రాణహిత నదికి జలహారతి ఇచ్చిన మంత్రులు, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయిస్తామని ప్రకటించారు.



## ప్రాణహితకు పూర్వవైభం

7లో

# తుమ్మిడిహెట్టి పూర్తి చేస్తాం

■ కమీషన్ల కోసమే ప్రాజెక్టును కేసీఆర్ పక్కనబెట్టారు
■ మంత్రులు జూపల్లి, వివేక్ వెంకటస్వామి
■ క్షేత్రస్థాయిలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రులు
■ మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రైతులకు పరిహారం అందిస్తామని హామీ
■ గ్రావిటీ ద్వారా నీటి మళ్లింపు..
■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు దక్కనున్న 2 లక్షల ఎకరాల సాగునీరు
■ త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టుకు శంకుస్థాపన
■ ప్రాజెక్టు సాధన కోసం బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు సహకరించాలని విజ్ఞప్తి







2

## జిల్లాకు 'ఆకాశవాణి' ఒక అపురూప వరం

■ 90 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా 'వాకథాన్'
■ జెండా ఊపి ప్రారంభించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
■ సంక్షేమ పథకాలు, ప్రజా బాహుళ్యానికి చేరవేయడంలో రేడియో పాత్ర అమోఘం
■ టీవీలు, పత్రికలు వెళ్లలేని గిరిజన ప్రాంతాలకు సమాచార వారధి 'ఆకాశవాణి'
■ జిల్లా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో రేడియో సేవలు ప్రశంసనీయం
■ ప్రధాని 'మన్ కీ బాత్'తో దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించిన ఇప్ప పువ్వు లడ్డు ఖ్యాతి

### ఉట్నూర్‌లో
## దొంగ నోట్ల కలకలం

■ బ్యాంకులో బయటపడ్డ వైనం
■ ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకుడికి షాక్
■ పోలీసుల నిఘా అవసరమంటున్న వ్యాపారులు
■ యూనియన్ బ్యాంకులో నగదు డిపాజిట్ చేస్తుండగా గుర్తింపు
■ రూ. 500 నోట్లు నాలుగు నకిలీవని తేల్చిన అధికారులు
■ చిన్న వ్యాపారులే టార్గెట్



2



### కడెం ప్రాజెక్టు మరమ్మతులు
# వేగవంతం చేయండి

■ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ■ వర్షాకాలం లోపు పనులు పూర్తికావాలి
■ అధికారులతో సమీక్షలో ఆదేశం ■ క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో భేటీ
■ డ్యామ్ తుక్కు అడ్డుకట్ట పనుల పురోగతిపై ఆరా ■ ప్రాజెక్టు మ్యాప్‌ను పరిశీలించి దిశానిర్దేశం.
■ వచ్చే సీజన్‌లో రైతులకు, ప్రజలకు ఎలాంటి ■ ఇబ్బందులు కలగకూడదని స్పష్టీకరణ




# ఆదిలాబాద్ జిల్లాకు 'ఆకాశవాణి'
# ఒక అపురూప వరం






**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**90 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా 'వాకథాన్'**
**జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్**
**ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా బాహుళ్యానికి చేరవేయడంలో రేడియో పాత్ర అమోఘం**
**టీవీలు, పత్రికలు వెళ్లలేని మారుమూల గిరిజన ప్రాంతాలకు సమాచార వారధి 'ఆకాశవాణి'.**
**జిల్లా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో రేడియో సేవలు ప్రశంసనీయం.**
**ప్రధాని 'మన్ కీ బాత్'తో దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించిన ఆదిలాబాద్ ఇప్ప పువ్వు లడ్డు ఖ్యాతి**

**ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆకాశవాణి కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం స్థానిక ఆకాశవాణి కేంద్రంలో 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన వాక్ థాన్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీనీ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ వాక్ థాన్ ర్యాలీ ఆకాశవాణి కేంద్రం నుండి గాంధీ పార్క్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లా చరిత్రలో ఆకాశవాణికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దేశంలో తొలినాళ్లలో ప్రారంభించబడిన మొదటి మూడు ఆకాశవాణి కేంద్రాలలో ఒకటిగా ఆదిలాబాద్ నిలవడం జిల్లాకు గర్వకారణమని అన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ఈ కేంద్రం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో రేడియో కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా టీబీ ముక్త భారత్ అభియాన్, ఆరోగ్య పాఠశాల కె.వి.కె ద్వారా అందుతున్న వివిధ రకాల పథకాలను గిరిజన మారుమూల గ్రామాలలోని ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ఆకాశవాణి అందిస్తున్న సేవలు అమోఘమని ప్రశంసించారు. టీవీలు లేదా వార్తాపత్రికలు చేరుకోలేని మారుమూల ప్రాంతాల్లో కూడా ఆకాశవాణి సమాచార వారధిగా పనిచేస్తోందని గుర్తు చేశారు. జిల్లాలోని ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో ఆకాశవాణి పాత్రను పోషిస్తుందని, గిరిజన కళలు, ఆర్కైవ్స్ ను రాబోయే రోజుల్లో జిల్లా స్థాయి వేడుకల్లో ప్రజలందరికీ ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆకాశవాణికి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రధాని నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా ఆదిలాబాద్ కు చెందిన ఇప్ప పువ్వు లడ్డు (మహువా లడ్డు) గురించి ప్రస్తావించడంతో, ఈ ప్రాంత విశిష్టత దేశమంతటికీ తెలిసిందని అన్నారు. ఒక చిన్న గొంతుక ఆకాశవాణి ద్వారా దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించడం గొప్ప విషయమని, జిల్లా ఖ్యాతిని పెంచుతున్న ఆకాశవాణి 90 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఉద్యోగులకు, కళాకారులకు హృదయపూర్వక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి రమేశ్వర్, సుమన్వతి రెడ్డి పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టు మరమ్మతులు వేగవంతం చేయండి



**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**
**వర్షాకాలం లోపు పనులు పూర్తికావాలి**
**అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే ఆదేశం**
**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో కీలక భేటీ.**
**డ్యామ్ తుక్కు అడ్డుకట్ట పనుల పురోగతిపై ఆరా**
**ప్రాజెక్టు మ్యాప్‌ను పరిశీలించి దిశానిర్దేశం.**
**వచ్చే సీజన్‌లో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని స్పష్టీకరణ**

**ఖానాపూర్, మే 8 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని కడం ప్రాజెక్ట్ మరమ్మతుల పనులు వేగవంతం చేపట్టాలని ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఇరిగేషన్ అధికారులు కడెం డ్యామ్ తుక్కు అడ్డు కట్ట, ట్రాస్ ర్యాక్ మ్యాప్ ను ఎమ్మెల్యే కు చూపించగా ఎమ్మెల్యే కడం ప్రాజెక్టు మ్యాప్ ను పరిశీలించారు. పూర్తి స్థాయిలో డ్యామ్ పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని రానున్న వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ ప్రవీణ్ కుమార్, డి ఈ వీరన్న, తదితరులు పాల్గున్నారు.



# కరీంనగర్ బంద్ దేనికోసం?

## బీఆర్ఎస్ తీరుపై పాయల్ శంకర్ ధ్వజం

**ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలను ప్రజలు ఛీత్కరించిన వారిలో మార్పు రాకపోవడం సిగ్గు చేటు అని, ఏ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కరీంనగర్ బంద్ కు పిలుపు ఇచ్చారో చెప్పాలని బీజేఎల్పీ ఉప నేత పాయల శంకర్?డిమాండ్?చేశారు. శుక్రవారం ఒక ప్రటకనలో పేర్కొంటూ బీజేపీ కార్యకర్తల ఆగ్రహానికి కారణం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోటి దురుసు ఫలితమేనని, ఇందులో ప్రజా కోణం ఏముందని నిలదీశారు. కరీంనగర్ బంద్ పేరుతో బీఆర్ఎస్ నేతలు అరాచకం చేయాలనుకుంటున్నారని, ప్రజా సంగ్రామ యాత్రలో బీజేపీ కార్యకర్తల తలలు పగలకొట్టినప్పుడు దాడులు చేయడం తప్పని గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. వడ్ల కొనుగోలు కేంద్రాల పరిశీలనకు వెళ్లినప్పుడు బీజేపీ నాయకుల వాహనాలను ధ్వంసం చేసినప్పుడు ప్రజాస్వామ్యం ఎక్కడ పోయిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న మా పార్టీ కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేయించి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినప్పుడు తప్పని తెలియదా అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తల, కరీంనగర్ ప్రజల మంచి తనాన్ని, సహనాన్ని చేతకాని తనంగా చూస్తూ ఎందుకు ఊరుకోవాలని పేర్కొన్నారు. అసలు ఈ వివాదానికి మూల కారకుడు కేటీఆర్ నేని, కాందిశీకుల భూముల వ్యవహారంలో సీఎంతో, బండి సంజయ్ కుమ్మక్కయ్యారని, ఆధారాలను బయటపెడతామని అడ్డగోలు ఆరోపణలు చేసింది కేటీఆర్ కాదా అన్నారు. 48 గంటల్లో ఆ ఆధారాలను బయట పెట్టాలని డిమాండ్ చేస్తే తోకముడించారని ఎద్దేవా చేశారు. ఆధారాలు లేకపోవడంతో ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ చెంచాలతో బూతులు తిట్టిస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడటం మానుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికే ప్రతిపక్ష నేతలు ఇకనైనా బుద్ధి తెచ్చుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని, లేనిపక్షంలో ఈసారి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదన్నారు.

# స్వీయ గణనతో జనగణన సులభతరం






**మే 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని ప్రజలకు పిలుపు**
**ఐబీ చౌరస్తా నుండి జెడ్పీ హైస్కూల్ వరకు సాగిన భారీ అవగాహన ర్యాలీ**
**ఖచ్చితమైన గణాంకాలే ప్రభుత్వ పథకాల రూపకల్పనకు దిక్సూచి: మంచిర్యాల అదనపు కలెక్టర్**
**కళాబృందాల పాటలతో జనగణనపై చైతన్యం**

**మంచిర్యాల, మే 8 (ప్రభాత సమాచారం)**

జనగణన 2027 లో భాగంగా స్వీయ గణనతో కార్యక్రమం సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు చేపట్టిన మారథాన్ వాక్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడాసేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా ఉప గణాంక అధికారి రాజేందర్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ గణనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు మారథాన్ వాక్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ తెలిసేలా ప్లకార్డులు ప్రదర్శించడంతో పాటు ప్రజలను స్వీయ గణనలో భాగస్వాములు కావాలని కోరుతూ నినాదాలు చేయడం జరిగిందని తెలిపారు. మన వివరాలు మనమే నమోదు చేద్దామని, స్వీయ గణనతో జనగణన సులభతరం అవుతుందని, జన గణన విజయవంతం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలు స్వీయ గణన సదుపాయాన్ని వినియోగించుకుని ఈ నెల 10వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణన పూర్తి చేసి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ద్వారా స్వీయ గణనపై పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.



# గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో పశుపోషణే కీలకం

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





బేల, మే 8 (ప్రభాత సమాచారం)

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంలో పశుపోషణ అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలన -ప్రగతిప్రణాళికలో భాగంగా శుక్రవారం బేల మండలం సిరిసన్న గ్రామంలో పశువైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర పశు సంవర్ధక చికిత్స, అవగాహన, 'మేలు జాతి దూడల ప్రదర్శన' కార్యక్రమాలకు ఆదిలాబాదు శాసన సభ్యులు పాయల్ శంకర్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా కలెక్టర్, సర్పంచ్, అధికారులు గోమాతకు పూజ కార్యక్రమాలు నిర్వహించి, వివిధ జాతుల పశువుల ప్రదర్శనను, మందుల స్టాళ్ళను తిలకించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మేలు జాతి దూడలను శాస్త్రీయ పద్ధతుల్లో పెంచడం ద్వారా పాల దిగుబడి పెరిగి, రైతులకు అధిక లాభాలు వస్తాయన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న కృత్రిమ గర్భధారణ వంటి ఆధునిక సౌకర్యాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. దూడలు పుట్టినప్పటి నుండి వాటికి సరైన పోషకాహారం, సకాలంలో టీకాలు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన పాడి సంపదను పెంపొందించుకోవచ్చని రైతులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాడి రైతులకు అన్ని విధాలా అండగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' (99 రోజుల ప్రణాళిక)లో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు. రైతులకు అవసరమైన మేలు రకం గడ్డి విత్తనాలు, గడ్డి కటింగ్ మిషన్లను ప్రభుత్వం అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువత పాడి పరిశ్రమను ఉపాధి మార్గంగా ఎంచుకోవాలని, జిల్లాలోని పాడి రైతుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు పశువైద్య అధికారులు రైతులకు వివిధ సబ్సిడీ పథకాలు, టీకాల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమంగా పెంచిన ముర్రా గేదె దూడలు, దేశీవాళీ ఆవు దూడల యజమానులకు కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులుగా పాల క్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జె.డి రామారావ్, జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ స్వామి, బేలా వ్యవసాయ అధికారి సాయి తేజా, బేల పశు వైద్య అధికారి దీప్ రథన్, ఎంపీఓ మహేష్ సర్పంచ్ కాత్యం పొచక్క, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## మొక్క జొన్న రైతులు
# ఆందోళన చెందవద్దు

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)

జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి జొన్న గింజను కొనుగోలు చేస్తామని, కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జొన్నల కొనుగోలు నిరంతరాయంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. గతంలో శనగ, సోయాబీన్ కొనుగోళ్ల సమయంలో వచ్చిన అపోహలకు తావు లేదని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన గ్రామవారీ షెడ్యూల్ ప్రకారమే రైతులు తమ జొన్నలను మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. దీంతో కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ తగ్గడంతో పాటు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, రైతులు మార్కెట్‌కు వచ్చే ముందు తమ షెడ్యూల్‌ను పరిశీలించాలని సూచించారు.

# నిరుద్యోగులకు వరం 'మెగా జాబ్ మేళా'



ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం):

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 20న నిర్వహించనున్న 'మెగా జాబ్ మేళా'ను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఈ జాబ్ మేళాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అర్హులైన నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి లాయక మొహియుద్దీన్, సంక్షేమ శాఖ అధికారి మిల్కా, పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం



ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం మరో భారీ జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన రావడం జరిగిందని, అదే స్ఫూర్తితో ఈ నెల 20వ తేదీన మావలలోని చిలుకూరి లక్ష్మి గార్డెన్స్‌లో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ మేళాలో సుమారు 50కి పైగా ఐటీ, సర్వీస్ సెక్టార్, అగ్రికల్చర్, మ్యానుఫ్యాక్చరింగ్, కాల్ సెంటర్స్ వంటి వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలు పాల్గొని, 5000కు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారని తెలిపారు. అభ్యర్థుల వయోపరిమితిని సరళీకరించి, వివిధ ఉద్యోగాలకు 18 నుండి 33 ఏళ్ల మధ్య ఉన్న వారికి అవకాశం కల్పిస్తూ, అర్హతలను బట్టి అభ్యర్థులకు ఏడాదికి ?1.5 లక్షల నుండి ?4 లక్షల వరకు ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీలు లభించే అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు పోస్టర్లలో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, తమ బయోడేటా లేదా సివి లను సిద్ధం చేసుకుని నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు. సందేహాల నివృత్తి కోసం 9666612707, 7981255978 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించి, జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



## ప్రతి ఇంటిని పక్కాగా
# నమోదు చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)

జిల్లాలో మే 11వ తేదీ నుండి ప్రారంభం కానున్న జనగణన-2027 హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా, అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జనగణన-2027 హౌస్ లిస్టింగ్ (ఇండ్ల జాబితా) ప్రక్రియ, ఇతర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాట్లాడుతూ, దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియలో ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబాన్ని ఖచ్చితంగా నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జనగణన సన్నాహకాల్లో భాగంగా మే 11 నుండి 13 వరకు మొదటి మూడు రోజుల పాటు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి హెచ్.ఎల్.బి (నూదీ) మ్యాపులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, జూన్ 9వ తేదీ లోపు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ఇండ్ల జాబితాను పూర్తి చేయాలని గడువు విధించారు. ఈ సర్వేలో సాంకేతిక పొరపాట్లు జరగకుండా టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయి సిబ్బందికి నిరంతరం దిశానిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క కుటుంబాన్ని వదలకుండా నమోదు చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, ఇందులో నిర్లక్ష్యం వహించకూడదని అధికారులను అప్రమత్తం చేశారు. నిర్ణీత గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేసి, సెన్సస్-2027 మొదటి దశను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రు, రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్ శ్రీహరి, సూపర్వైజర్లు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### మంత్రి వివేక్ వెంకట స్వామి

మందమర్రి, మే 8 (ప్రభాత సమాచారం)

ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వివేక్ వెంకట స్వామి కోరారు. శుక్రవారం మందమర్రి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

## పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ





**లక్షెట్టిపేట, మే 8 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా జరిగిన ప్రమాదంలో గోడ కూలి రైతులకు మృతి చెందగా ఆ ప్రదేశాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, లక్షెట్టిపేట తహసిల్దార్ దిలీప్ కుమార్, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. అకాల వర్షం కారణంగా లక్షెట్టిపేట మండలం కొత్తూరు లోని కొనుగోలు కేంద్రంలో జరిగిన ప్రమాదంలో రైతులు మృతి చెందడం బాధాకరమని తెలిపారు. రైతు సమస్యల పరిష్కారంలో భాగంగా రవాణా ప్రక్రియలో లారీ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, కొత్తూరు కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ధాన్యాన్ని నెల్కివెంకటాపూర్ లోని గోదాముకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అకాల వర్షం కారణంగా ప్రమాదంలో మృతి చెందిన కొత్తూరు గ్రామానికి చెందిన వెంకటేష్, గంపలపల్లి గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకులు తనుగుల నాగరాజు, అభిరామ్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన నెల్కి లచ్చన్న కుటుంబాన్ని జిల్లా కలెక్టర్, దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే లతో కలిసి పరామర్శించి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి మండలంలోని మిట్టపల్లి లో గల శ్రీరామకృష్ణ ట్రేడర్స్ రైస్ మిల్లును సందర్శించి అక్కడ నెలకొన్న లారీ ధాన్యం దిగుమతి, హమాలీల సమస్యను పరిష్కరించే దిశగా వారితో సమీక్షించారు. ప్రభుత్వం లారీలతో పాటు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం రవాణాకు అవకాశం కల్పించిందని, లారీల నిర్వాహకులు సహకరించాలని, ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా జరిగేలా హమాలీలు కలిసి రావాలని తెలిపారు. ఈ నేపథ్యంలో హమాలీలు, లారీల నిర్వాహకులు జిల్లా కలెక్టర్ చెప్పిన అంశాలను అంగీకరించడంతో పరిస్థితి అనుకూలంగా మారింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌పీఎం మిల్లును సందర్శించిన మంత్రి జూపల్లి

**ఆసిఫాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)**

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కాగజ్నగర్లోని పేపర్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుసిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం మిల్లులోని వివిధ విభాగాలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. కలప నుంచి కాగితం తయారయ్యే వివిధ దశలను మంత్రి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కలపను ముక్కలుగా చేయడం ఆపై గుజ్జుగా మార్చడం, రసాయనాల వినియోగం నుంచి తుది దశలో పేపర్ రోల్స్ సిద్ధమయ్యే వరకు సాగే సంక్లిష్ట ప్రక్రియను, యంత్రాల పనితీరును మిల్లు సాంకేతిక నిపుణులు ఆయనకు వివరించారు. ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం తదితర అంశాలపై ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె హరిత ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎస్పీ నితికా పంత్ పాల్గొన్నారు.

# దొంగతనాల నివారణపై ప్రత్యేక దృష్టి

## బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్

**మందమర్రి, మే 8 (ప్రభాత సమాచారం)**

బంగారు ఆభరణాల వ్యాపారులు,గోల్డ్ లోన్ సంస్థల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలనీ బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మందమర్రి ఇల్లందు క్లబ్‌లో బెల్లంపల్లి సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బ్యాంకులు,ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు, గోల్డ్ షాపులు,లాడ్జిల మేనేజర్లు, యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ,నేరాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు అత్యంత అవసరమన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులకు లాడ్జిల్లో గదులు కేటాయించే సమయంలో,వారి ఆధార్ కార్డుతో అనుసంధానమైన ఫోన్ నంబర్లను పరిశీలించిన అనంతరమే గదులు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, దొంగలు బంగారాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని తెలిపారు. బ్యాంకులు, ప్రైవేట్ గోల్డ్ లోన్ సంస్థలు, ఆభరణాల వ్యాపారులు తమ భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని అన్నారు. ఫైర్ సైరన్‌లను కూడా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గన్ లైసెన్స్ కలిగిన




వ్యక్తులను భద్రతా సిబ్బందిగా నియమిస్తే పూర్తి స్థాయి భద్రత కల్పించవచ్చని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేర సంఘటనలు జరిగిన తర్వాత ఫిర్యాదు చేయడం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రాంతాన్ని నేరరహితంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మందమర్రి సీఐ పర్స రమేష్ ,బెల్లంపల్లి ఎస్ఐలు,బ్యాంకు మేనేజర్లు,గోల్డ్ షాప్ యజమానులు,లాడ్జ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పంట సాగుపై అవగాహన

**వాంకిడి, మే 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఖిరిడీ గ్రామములో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' రైతులకు పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ అనురాధ,సౌజన్య పాల్గొని, వారు మాట్లడుతూ రైతులు యూరియా వినియోగం తగ్గించాలని, పంట మార్పిడి చేయాలనీ, పచ్చిరొట్ట ఎరువులు వినియోగం పెంచాలని, పంట వ్యర్థాలను కాల్చకుండా వేసవి దుక్కులో కలియ దున్నలనీ తెలియచేశారు. నిషేధిత మందులు, నీటి యాజమాన్యం, కూరగాయ పంటలలో కోతల మధ్య పిచికారి విధానం మరియు నేలలో సేంద్రీయ పదార్థాలు పెంచడం వంటి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సి ఈ ఓ ఒ మాజీ, జాజూ శంకర్, అరవింద్, ఖిర్డీ సర్పంచ్ అమృత, ఉప సర్పంచ్ సాగర్, గ్రామ పాటేల్ సంతోష్ పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**మంచిర్యాల, మే 8 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి అంజయ్య తో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు దాదాపు 5వేల విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలను పూర్తి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు త్రాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు, సరిపడా ఫర్నిచర్, మూత్రశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా విద్యుత్ కోతలు లేకుండా నిరంతర సరఫరా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, ఆర్ టి సి అధికారులు విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానుసారంగా బస్సులు నడపాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద రక్షణ చర్యలలో భాగంగా 163 బి.ఎన్.ఎస్.ఎస్. అమలుపై సంబంధిత తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, వైద్య సిబ్బంది అవసరమైన మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లతో అందుబాటులో ఉండాలని, అత్యవసర సేవల నిమిత్తం



అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలు పూర్తి బందోబస్తు మధ్య తరలించాలని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని తెలిపారు. పరీక్షలను అధికారులు సమన్వయంతో పని చేసి ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీపీఓ రమేష్ కుమారుని వివాహ వేడుకకు కలెక్టర్ హాజరు

**ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం):**

జిల్లా పంచాయతీరాజ్ అధికారి (డీపీఓ) జి. రమేష్ కుమారుని వివాహ వేడుక శుక్రవారం వైభవంగా జరిగింది. స్థానిక గాయత్రి గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ శుభకార్యానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన వధూవరులను పూలమాలలతో అభినందించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతకుముందు వేడుకకు విచ్చేసిన కలెక్టర్‌కు డీపీఓ రమేష్ మరియు వారి కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలో పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.





## వరి కొనుగోలు కేంద్రాలలో
# సమస్యల పరిష్కారానికి చర్యలు

**మంచిర్యాల అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**లక్షెట్టిపేట, మే 8 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్, లక్సెట్టిపేట మండలాలలోని పలు వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. హాజీపూర్ మండలంలో రహదారిపై రైతులు నిర్వహిస్తున్న రాస్తారోకో వద్దకు చేరుకుని, రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారంపై హామీ ఇచ్చి ఆందోళనను విరమింపజేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వెంటనే ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు హాజీపూర్ మండలంలోని పడ్తన్‌పల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి టార్పాలిన్ల కొరతపై రైతులు చేసిన ఫిర్యాదులను మార్కెటింగ్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, మిల్లర్లతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం కర్ణమామిడి వరి కొనుగోలు కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి, సర్పంచ్, ఇతర అధికారులతో కలిసి సందర్శించి కేంద్రంలో కొనుగోలు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా పాటించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అవసరానికి అనుగుణంగా లారీలను సమకూర్చాలని రవాణా కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల హమాలీలను సమానంగా కేటాయించి, వరి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. హాజీపూర్ మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, లారీల కేటాయింపులో రవాణా కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే 5 లారీలను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. లక్సెట్టిపేట మండలంలోని మిట్టపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, వరి సంచుల లోడింగ్ పనులపై నిర్వాహకులతో సమీక్షించి కొనుగోలు, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వెంకట్రావుపేట వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, నిల్వ సమస్యపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అందుబాటులో ఉన్న సుమారు 1 వేయి మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల పీఏసీఎస్ గోదాంను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలం తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉట్నూర్‌లో దొంగ నోట్ల కలకలం



**బ్యాంకులో బయటపడ్డ అసలు రంగు! - ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకుడికి షాక్**
**- పోలీసుల నిఘా అవసరమంటున్న వ్యాపారులు - బ్యాంకులో నగదు డిపాజిట్ చేస్తుండగా గుర్తించిన సిబ్బంది.**
**రూ. 500 నోట్లు నాలుగు నకిలీవని తేల్చిన బ్యాంక్ అధికారులు - సీఎస్పీ సెంటర్ నిర్వాహకుడు ఓంకార్‌కు రూ.2 వేల మేర నష్టం.**
**చిన్న వ్యాపారులను టార్గెట్ చేస్తున్న కేటుగాళ్లు - ఆందోళనలో స్థానికులు**

**ఉట్నూర్, మే 8 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండల కేంద్రంలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ఓఎస్ ఆన్‌లైన్ సెంటర్‌కు వచ్చిన నగదును స్థానిక యూనియన్ బ్యాంక్ శాఖలో శుక్రవారం డిపాజిట్ చేసేందుకు సెంటర్ నిర్వాహకుడు వెళ్లాడు. డబ్బును బ్యాంకులో జమ చేస్తున్న సమయంలో సిబ్బంది నోట్లను పరిశీలించగా రూ.500 విలువైన నాలుగు దొంగ నోట్లు ఉన్నట్లు గుర్తించారు. దీంతో బ్యాంకు సిబ్బంది సంబంధిత యువకుడికి విషయం తెలియజేశారు. ఈ ఘటనతో అతను ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యాడు. తాను రోజంతా ఆన్‌లైన్ సేవలతో పాటు యూనియన్ బ్యాంక్ సహకారంతో సీఎ స్పీ సెంటర్ నిర్వహిస్తున్నానని, రూ.2 వేల వరకు నష్టం వాటిల్లిందని సెంటర్ నిర్వాహకుడు ఓంకార్ ఆవేదన వ్యక్తం చేశాడు. చిన్న వ్యాపారులు దొంగ నోట్ల కారణంగా నష్టపోకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.



# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**మంచిర్యాల, మే 8 (ప్రభాత సమాచారం)**
బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో స్లాటర్ హౌస్ నిర్వాహకులతో సీపీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోలీస్‌శాఖకు సహకరించాలని సూచించారు. పశువుల కొనుగోలు, రవాణా, వధ ప్రక్రియలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, కోర్టు మార్గదర్శకాలు పాటించాలని, రవాణా సమయంలో జంతువులకు సరైన సంరక్షణ కల్పించాలని, తనిఖీల సమయంలో పోలీస్, వెటర్నరీ, రవాణా శాఖ అధికారులకు సహకరించాలని సూచించారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా నకిలీ లేదా చెల్లని వెటర్నరీ సర్టిఫికెట్లు ఉపయోగించరాదని, అనుమతి లేని ప్రదేశాల్లో జంతువుల వధ, బహిరంగ ప్రదేశాల్లో మాంసం విక్రయాలు జరుపరాదన్నారు. సోషల్ మీడియాలో మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే వీడియోలు, ఫొటోలు షేర్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగ సమయంలో ప్రజల మనోభావాలను గౌరవిస్తూ సామరస్య వాతావరణం నెలకొనేలా నిర్వాహకులు వ్యవహరించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి కార్యకలాపాలు అయినా ఉపేక్షించమని సీపీ హెచ్చరించారు. అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్‌గౌడ్, మంచిర్యాల సీఐ ప్రమోద్‌రావు, బెల్లంపల్లి సీఐ అనూప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు భీమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్వీయ గణనతో జనగణన సులభతరం






**మంచిర్యాల, మే 8 (ప్రభాత సమాచారం)**
జనగణన 2027 లో భాగంగా స్వీయ గణనతో కార్యక్రమం సులభతరం అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు చేపట్టిన మారథాన్ వాక్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడాసేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా ఉప గణాంక అధికారి రాజేందర్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ గణనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు మారథాన్ వాక్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ తెలిసేలా ప్లకార్డులు ప్రదర్శించడంతో పాటు ప్రజలను స్వీయ గణనలో భాగస్వాములు కావాలని కోరుతూ నినాదాలు చేయడం జరిగిందని తెలిపారు. మన వివరాలు మనమే నమోదు చేద్దామని, స్వీయ గణనతో జనగణన సులభతరం అవుతుందని, జన గణన విజయవంతం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలు స్వీయ గణన సదుపాయాన్ని వినియోగించుకుని ఈ నెల 10వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణన పూర్తి చేసి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ద్వారా స్వీయ గణనపై పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జనగణనపై అవగాహన కల్పించేందుకు

# భారీ మారథాన్ నిర్వహణ



### జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్, మే 8 (ప్రభాత సమాచారం)**
దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్మల్ పట్టణంలో భారీ మారథాన్ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించిన ఈ మారథాన్‌ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ప్రగతి, ప్రణాళికాబద్ధ అభివృద్ధికి జనగణన అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ అని తెలిపారు. జనాభా లెక్కల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక చేపడుతుందని వివరించారు. జనగణన-2027లో భాగంగా ప్రతి పౌరుడు “స్వీయ గణన” విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవాలని కోరారు. అవగాహన లేని వారికి ఇతరులు సహకరించాలని, సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, సి పి ఓ జీవరత్నం, డి వై ఎస్ఓ కాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, ఎల్‌డీఎం రామ్ గోపాల్, డీపీఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ పీజీ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# చెక్ పోస్టులను ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**జన్నారం, మే 8 (ప్రభాత సమాచారం)**
అటవీ శాఖ ఆధ్వర్యంలో ఖానాపూర్ నియోజక వర్గం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి వాహనాల రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజక వర్గంలోని జన్నారం మండలం ఇందన్ పల్లి, తపాల్‌పూర్, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం కొత్తగూడ, నిర్మల్ జిల్లా కడెం మండలం పాండవపూర్ లలో నూతన చెక్ పోస్టులను ప్రారంభించామన్నారు. అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అధికారులు ఈ చెక్ పోస్టులను గతంలో ఏర్పాటు చేసినప్పటికి లోకల్ వాహనాలను మినహాయించాలనే ఉద్దేశంతో ఆ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి నియోజక వర్గంలో రోజు తిరిగే లోకల్ వాహనాలకు మినహాయింపు కలిగించామన్నారు. ఇక నుంచి లోకల్ వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగవన్నారు. అధికారులు అటవీ జంతువులు, సంపద పరిరక్షణకు కృషి చేస్తూ ప్రజలకు, వాహనదారులకు అందుబాటులో ఉంటూ రక్షణగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, స్థానికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## మహిళల రక్షణే

# షీటీం ప్రధాన ధ్యేయం

**రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా**

**సీపీ కార్యాలయంలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భరోసా కేంద్రాల సిబ్బందితో సమీక్ష**

**మంచిర్యాల, మే 8 (ప్రభాత సమాచారం)**
మహిళల రక్షణ, భద్రత షీటీం ప్రధాన ధ్యేయమని రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. శుక్రవారం సీపీ కార్యాలయంలో యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ భరోసా కేంద్రాల సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ షీటీం ఎల్లప్పుడూ మహిళలకు అండగా ఉంటుందని, బస్టాండ్, ప్రధాన కూడళ్లు, కళాశాలలు, పాఠశాలల ప్రాంతాల్లో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. భరోసా కేంద్రాల్లో లీగల్ అడ్వయిర్, కౌన్సిలర్, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లైంగిక వేధింపులకు గురైన మహిళలకు, బాలికలకు సంబంధించిన కేసులు, పోలీస్ స్టేషన్‌లో నమోదు కాగానే అవసరమైన సహాయం అందిస్తూ వారి మానసిక పరిస్థితి, విద్యా పరిస్థితులు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని సూచించారు. పిల్లల అశ్లీల వీడియోలు, అత్యాచారాలు, సామూహిక అత్యాచారాలకు సంబంధించిన వీడియో లను అప్‌లోడ్ చేయడం లేదా డౌన్‌లోడ్ చేయడం ఐటీ చట్టంలోని సెక్షన్ 67బీ ప్రకారం నేరమన్నారు. యువతులు, మహిళలు అత్యవసర పరిస్థితుల్లో షీటీం నెంబర్లకు, లేదా 100నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. రామగుండం పోలీస్ కమిషరేట్ షీటీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ నెంబర్ 8712659384, మంచిర్యాల జోన్ 8712659385 నెంబర్‌కు కాల్‌చేయాలన్నారు. అడిషనల్ డీసీపీ(అడ్మిన్) శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్రగౌడ్, ఇన్‌స్పెక్టర్ భీమేష్, పెద్దపల్లి ఏహెచ్‌టీయూఎస్ఐ శైలజ, షీటీమ్ ఎస్ఐ ఉషారాణి, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# కాళ్లు మొక్కుతాం.. ధాన్యం కొనండి సార్

### అదనపు కలెక్టర్ కాళ్లపై పడి వేడుకున్న రైతులు

### రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో



**మంచిర్యాల, మే 8 (ప్రభాత సమాచారం)**
కాళ్లు మొక్కు తాం కనికరించండి సార్.. పుణ్యముంటది ధాన్యం కొని మా ఇబ్బందులు తొలగించండి సార్ అంటూ.. అన్న దాతలు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య కాళ్లపై పడి శుక్రవారం వేడుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తూకం వేయకపోవడం, మిల్లులకు తరలించడంలో జాప్యాన్ని నిరసిస్తూ మండలంలోని పెద్దంపేట, టీకనపల్లి, హాజీ పూర్, కర్ణమామిడి, పడ్తనపల్లి గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం హాజీపూర్ మండల కేంద్రంలో 63వ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టా రు. ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, రైతులను కాపాడాలని, కలెక్టర్ వచ్చి న్యాయం చయాలని నినా దాలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సార్ మా వద్దు కొ నండి మమ్మల్ని ఆదుకోండి అంటూ రైతులు చేసిన విజ్ఞప్తులు అక్కడు న్న వారిని కంటతడిపెట్టించాయి. సుమారు రెండు గంటల పాటు సాగిన రాస్తారోకోతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపో యాయి. సమాచారం అందుకున్న హాజీపూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్ వద్దకు చేరుకుని రైతులను సముదా యించే ప్రయత్నం చేశారు. గంటలోపు అధికారులు, లారీలు కొనుగోలు కేంద్రాలకు చేరుకుంటారని, ధాన్యం తరలింపు ప్రారం భమవుతుందని హామీ ఇచ్చినా రైతులు వెనక్కి తగ్గలేదు. దీంతో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వగా జిల్లా అడిషనల్ కలెక్టర్ అక్కడకు చేరుకుని రైతులతో మాట్లడారు. ఈ సందర్భంగా రైతు లు తమ గోడును వెళ్లగక్కు తూ అధికారుల కాళ్లపై పడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. ఏడాది పొడవునా పండించిన ధాన్యం కళ్లముందే పాడైపోతుందని, మ మ్మల్ని ఆదుకోవాలని వేడుకున్నారు. రైతుల ఆవేదనను విన్న అడిషనల్ కలెక్టర్ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ఇప్పటికే రైసు మిల్లర్లు, కాంట్రాక్టర్లతో మాట్లాడినట్లు ఆయన వెల్లడిం చారు. లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియ లో ఇబ్బందులు తలెత్తకుండా హమాలీలను, అదనపు సిబ్బందిని అం దుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. తడిసిన ధాన్యంపై రైతులు ఆందోళన చెందవద్దని, ఆరబెట్టిన త ర్వాత ప్రతి గింజను కొంటామని స్పష్టం చేశారు. మొదటి వారం రోజులు సాంకేతిక కారణాలతో జాప్యం జరిగినప్పటికీ ఇకపై కొనుగోలు ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. అడిషనల్ కలెక్టర్ హామీతో కొంత ఊరట చెందిన రైతులు నిరసనను విరమించారు. హామీలు అమలు కాకపోతే మళ్లీ రోడ్డెక్కుతామని రైతులు హెచ్చరించారు.

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి, కమీషన్ల కోసం కాళేశ్వరం వైపు మళ్లించిన ప్రాణహిత ప్రాజెక్టుకు పూర్వవైభవం తెస్తామని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంత్రులు శుక్రవారం కౌటాల మండలం తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు రీ-డిజైనింగ్ పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని, కేవలం రూ. 25 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్ష కోట్లకు పెంచి రైతులకు మొండిచేయి చూపారని మంత్రులు ధ్వజమెత్తారు. "మహారాష్ట్ర ప్రభుత్వంతో నెలకొన్న అడ్డంకులను త్వరలోనే చర్చల ద్వారా పరిష్కరిస్తాం. ముంపు రైతులకు న్యాయం చేస్తాం. అతి తక్కువ ఖర్చుతో, గ్రావిటీ ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ప్రాణహిత నదికి జలహారతి ఇచ్చిన మంత్రులు, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయిస్తామని ప్రకటించారు.



# ప్రాణహితకు పూర్వవైభం

# తుమ్మిడిహెట్టి పూర్తి చేస్తాం

- ■ కమీషన్ల కోసమే ప్రాజెక్టును కేసీఆర్ పక్కనబెట్టారు
- ■ మంత్రులు జూపల్లి, వివేక్ వెంకటస్వామి
- ■ క్షేత్రస్థాయిలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రులు
- ■ మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రైతులకు పరిహారం అందిస్తామని హామీ
- ■ గ్రావిటీ ద్వారా నీటి మళ్లింపు..
- ■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు దక్కనున్న 2 లక్షల ఎకరాల సాగునీరు
- ■ త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టుకు శంకుస్థాపన
- ■ ప్రాజెక్టు సాధన కోసం బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు సహకరించాలని విజ్ఞప్తి




(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

తుమ్మడిహెట్టి బ్యారేజీ పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు, గనులు కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి అన్నారు. కౌటాల మండలం తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని శుక్రవారం నీటి పారుదలశాఖ అధికా రులతో కలిసి మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. బ్యారేజీ ఎత్తు, నిల్వ సామర్థ్యం, కాల్వల నిర్మాణం, ముంపు ప్రాంతాలు, అటవీ, పర్యావరణ అనుమతులు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ప్రాణహిత నదికి జలహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్కర ఘాట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడా రు. త్వరలోనే మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు చేపడుతామని చెప్పారు. మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే రైతులకు తగిన పరిహారం చెల్లిస్తామని తెలిపారు. తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా ప్రాజెక్టు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. అనంతరం మంత్రి వివేక్‌వెంకటస్వామి మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమీషన్ల కోసమే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి కాళేశ్వరం వైపు మళ్లించారని ఆరోపించారు. కేసీఆర్ అర్ధరాత్రి ఆలోచనలతోనే రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చెప్పారు. ప్రజలపై అప్పుల భారం మోపారని చెప్పారు. మహారాష్ట్రతో తుమ్మిడిహెట్టి ఒప్పందం చేసుకుని కాళేశ్వరం కట్టారని, పది వేల కోట్లు ఖర్చు చేసి దానిని మరో ఇరువై ఐదు వేల కోట్లతో పూర్తయ్యేదని అన్నారు. కానీ లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కడితే ఒక్క టీఎంసీ కూడా సరిగ్గా వాడలేదని తెలిపారు. ప్రాణ హిత ప్రాజెక్టుతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు ఇచ్చే అవకాశం ఉందన్నా రు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణంతో మహారా ష్ట్రకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోవాలని కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాణహిత ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకునేలా తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని కోరారు. రైతులకు న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత నదిలో పూజలు చేసి బుద్ధ విహార్, అంబేద్కర్ విగ్రహం వద్ద పూజలు నిర్వ హించారు. సుమారు గంటన్నర పాటు ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో మంత్రులు అధికారులతో సమాచారం సేకరించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సస్యశ్యామలవుతుందన్నారు. గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశం ఉండడంతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, గడ్డం వినోద్, కలెక్టర్ హరిత, ఎస్పీ నికితా పంత్, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఎస్పీ వహీదోద్దీన్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు సిడాం గణపతి, జానకి రాం, మాంతయ్య, విశ్వనాథ్, హర్షద్‌హుస్సేన్, సిద్దాల దేవయ్య, తహసీల్దార్ ప్రమోద్, ఎంపీడీవో ప్రసాద్, ఇరిగేషన్ అధికారులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

మంచిర్యాల, మే 8 (ప్రభాత సమాచారం)

పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల కేంద్రంలో 63వ జాతీయ రహదారిపై శుక్రవారం రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ఆరబోసిన వరి ధాన్యాన్ని తూకం వేయకపోవడం, మిల్లులకు తరలింపులో తీవ్ర జాప్యం చోటు చేసుకోవడంతో హాజీపూర్ మండలంలోని పెద్దంపేట, టీకనపల్లి, హాజీపూర్, కర్ణ మామిడి, పడ్తనపల్లి గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి రహ దారిపై బైఠాయించి భారీ ధర్నా చేపట్టారు. ధాన్యం వెంటనే కొనాలని, రైతును కాపాడాలని, కలెక్టర్ వచ్చి న్యాయం చేయాలంటూ నినదించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో ఇప్పటికే తీవ్ర నష్టపోయిన రైతులు, కొనుగోలు ప్రక్రియలో జాప్యం కారణంగా మరింత ఆందోళనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

**అదనపు కలెక్టర్ హామీతో...**

హాజీపూర్ ఎస్సై కిరణ్‌కుమార్ ధర్నా వద్దకు చేరుకుని రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. కలెక్టర్ స్వయంగా రావాలి, స్పష్టమైన హామీ ఇవ్వాలంటూ రైతులు రహదారిపై బీష్మించుకు కూర్చోగా ఎస్సై ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) చంద్రయ్య ధర్నా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును వెల్లగక్కారు. కష్టపడి పండించిన ధాన్యం కళ్లముందే పాడైపోతోందని.. మమ్మల్ని ఆదుకోవాలంటూ కాళ్లపై పడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. రైతుల ఆవేదనను విన్న అడిషనల్ కలెక్టర్ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి రోజుకు కనీసం మూడు నుంచి ఐదు లారీలను పంపించి ధాన్యం తరలింపును వేగవంతం చేస్తామన్నారు. ఈ విషయ మై ఇప్పటికే రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో మాట్లాడినట్లు వెల్లడించారు. లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలో ఇబ్బందులు తలెత్తకుండా హమాలీలను, అద నపు సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ఇకపై కొనుగోలు ప్రక్రియ వేగవంతం అవుతుందని భరోసా ఇచ్చారు. రైతులు కూడా ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ హామీతో కొంత ఊరట చెందిన రైతులు చివరికి తమ నిరసనను విరమిం చారు. సుమారు రెండు గంటల పాటు సాగిన ఈ నిరస నతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఇరువైపులా మూ డుకిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.





- సహజ సిద్ధమైన నీటిని అందించే మట్టి కుండ
- ఆదిలాబాద్ రంజన్‌లకు నేటికి తగ్గని డిమాండ్
- వేసవి వచ్చిందంటే ప్రతి ఇంట్లో ఉండాల్సిందే
- దాహార్తి తీరాలంటే మట్టికుండ నీరు తగాల్సిందే
- పేదోడి ఫ్రిడ్జ్‌గా ఖ్యాతి.. 100 శాతం ప్యూరి ఫైర్
- మట్టి కుండతో వేసవిలో విద్యుత్ ఆదా
- చెమటోడుస్తున్నా గిట్టుబాటు లేదు
- కుల వృత్తిని వదులుకోలేక, గిట్టుబాటుకాకున్న కుండలను తయారు చేస్తున్న కుమ్మరులు

# మట్టికుండ సల్లంగుండ

## అమృతధార.. మట్టికుండ నీరు

రాష్ట్రంలోనే ఆదిలాబాద్ జిల్లా రంజన్‌లకు పెట్టింది పేరు.. ఇక్కడ తయారు చేసిన రంజన్‌లకు రాష్ట్ర వ్యాప్తంగా మంచి గిరాకీ ఉంటుంది.. నాణ్యత విషయంలో రాజీపడకుండా నాణ్యమైన మట్టితో ఇక్కడి రంజన్‌లు, కుండలను తయారు చేస్తారు కుమ్మరులు.. ఇక వేసవి వచ్చిందంటే చాలు ప్రతీ ఇంట్లో కుండ ఉండాల్సిందే. పల్లె నుండి నగరం వరకు ఏదైనా కావచ్చు వంటింట్లో మట్టి కుండకు వేసవిలో ప్రత్యేక స్థానం ఉంటుంది. సహజ సిద్ధంగా నీటిని చల్లబర్చే గుణం మట్టి కుండది. మట్టి కుండ, రంజన్ తయారీ కోసం కుమ్మరులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. మట్టి కుండలో ఉన్న అతి సూక్ష్మ రంధ్రాల గుండా గాలి కుండలోకి దూరి అందులోని నీటిని సహజసిద్ధంగా, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చల్లబర్చుతుంది. అంతేకాక అందులోని నీరు నేచురల్‌గా 100 శాతం ప్యూరి ఫైర్‌గా మారుతుంది. ఫలితంగా ఆరోగ్యంతో పాటు వేసవిలో తీరని దాహార్తి.. మట్టి కుండలోని నీటిని సేవిస్తే ఇట్టే తీరిపోవడం ఈ కుండ స్పెషాలిటీ. అందుకే మట్టి కుండని ఆధునిక యుగంలో అమృత ధారగా పిలుచుకుంటారు. అయితే ప్రస్తుతం ఆశించినంతగా లాభాలు రావడం లేదని, కుల వృత్తిని వదులుకోలేక.. కుండులు తయారీ చేస్తున్నామని కుమ్మరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని పలు గ్రామాల్లో వేసవి కాలంలో రంజన్‌లు, మట్టి కుండల తయారీ అధికంగా కొనసాగిస్తారు. వేసవి కాలంలో మట్టికుండల తయారీ అధికంగా ఉంటుందని, కొన్ని సార్లు లాభాలు వస్తాయని, ఆధునిక కాలంలో మారుతున్న జీవ నశైలితో ప్రస్తుతం ఆశించిన మేర లాభాలు రావడం లేదని కుమ్మరులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ఆదిలాబాద్ జిల్లా రంజన్‌లు, కుండలు అంటే పెట్టింది పేరని, ఇక్కడ రంజన్‌లు, కుండలను వేసవికి ముందుగానే పెద్ద మొత్తంలో తయారు చేయించుకొని ఇరత రాష్ట్రాల్లో విక్రయించే వారని కానీ నేడు పూర్తిగా తగ్గిపోయిందని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇక వేసవి కాలంలో మట్టి కుండలోని మంచినీరు తాగడం వల్ల వేసవి తీవ్రత నుంచి వెంటనే ఉపశమనం పొందేందుకు అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. సామాన్యుడి మొదలు ధనికుల వర కు వేసవికాలంలో మట్టికుండలపై ఆసక్తి చూపుతారు. ఒక్కో కుండ రూ. 200 నుండి రూ.250 వరకు విక్రయిస్తున్నారు. మట్టికుండలను నాణ్యత ప్రమాణాలతో తయారు చేస్తామని నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదంటున్నారు. ప్రభు త్వం ఆర్థికంగా సహకరిస్తే మరింత ఉత్పత్తులు చేసేందుకు అవకాశం ఉంటుందని, ప్రభుత్వం కులవృత్తులకు కేటాయిం చిన బడ్జెట్‌లోని నిధులను తయారు చేయు పరికరాల కొను గోలుకు రుణం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



**100 శాతం ప్యూరి ఫైర్...**

శరీరంలో మిటాలిజం రేటును జీర్ణశక్తిని పెంచి, కొవ్వును నియంత్రించడంలో మట్టి కుండలోని నీరు దోహదపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. మట్టి కుండలో నీరును నిల్వ చేయడం మూలాన నీటిలోని మలినాలను బ్యాక్టీరియా, ఫంగస్‌ను వేరు చేసి సహజసిద్ధమైన తాగునీటిని అందిస్తుంది. మట్టి కుండలోని నీటిని నిత్యం సేవించడం ద్వారా ఉదర సంబంధిత వ్యాధులను తగ్గించి, అజీర్తి, అసిడిటి సమస్యలను అరికడుతుంది. అదే విధంగా మట్టి కుండలోని నీరు సహజసిద్ధ పరిస్థితుల్లో చల్ల బడటం కారణంగా ఇమ్యూనిటీ గుణాలు అధికంగా లభించడంతో పాటు వేసవిలో వచ్చే సన్‌స్ట్రోక్‌ను మట్టి కుండ నీరు నివారిస్తుంది. మట్టికుండలో నిల్వచేసిన నీళ్లు సేవించడం అమృతప్రాయమని పెద్దలు అభివర్ణిస్తుంటారు.

**సహజంగా చల్లబరుస్తుంది..**

కుండలో నీళ్లు సహజంగాచల్లగా మారుతాయి. బంక మట్టితో, ప్రత్యేక కళతో కుమ్మరులు మట్టికుండను తయారు చేస్తారు. తయారు చేసే క్రమంలో సహజ సిద్ధం గా మట్టి కుండకు అతి సూక్ష్మ రంధ్రాలు ఏర్పడుతాయి. ఫలితంగా అందులో నీరు నిల్వ చేయడం కారణంగా అతి సూక్ష్మ రంధ్రాల నుండి గాలి, కనిపించని వెలుతురుదూరి నీటిని స్వచ్ఛంగా, చల్ల బర్చుతాయి. దీంతో నీటిలో ప్రత్యేక గుణాలు చేరి తాగడానికి అతి స్వచ్ఛతగా మారుతాయి. నీరు సహజ సిద్ధంగా చల్లబడటం కారణంగా వేసవిలో మట్టి కుండ నీరు సేవించిన వారు వేసవి తాపం నుండి ఇట్టే బయటపడతారు. ఇక మట్టి కుండ నీరు వాడటం వల్ల కొంతమేర విద్యుత్ ఆదా చేయవచ్చు. ఫలితంగా కరెంట్ కోత సమస్యలున్నా చల్లని నీరు సేవించవచ్చు. కాస్ట్ ఏ పెక్టెడ్, ఏకో ఫ్రెండ్లీ కాబట్టి వేసవిలో మట్టికుండలోని నీరు తాగడం ఎంతో ఆరోగ్య కరమని నిపుణులు చెబుతున్నారు.





**ఇమ్యూనిటీ గుణాలు అధికం..**

మట్టికుండలో నీళ్లు తాగడం వల్ల నీళ్లలోని సహజ మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ కోల్పోకుండా మట్టికుండ కాపా డుతుంది. స్వచ్ఛమైన నీటిని శరీరానికి అందడం కారణంగా శరీరం డీహైడ్రేడ్ కాకుండా శక్తి పెంపొందింప బడుతుంది. మట్టికుండలో నీటిలో ఇమ్యూనిటీ గుణాలు కూడా అధికం, ఈ నీరు తాగడం వలన అలసట కూడా దరిచేరదు.

**ఆల్కలైన్ నేచర్..**

అసిడిటి పరిస్థితుల్లో వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. అల్కలైన్ కంటే మరింత ఎక్కువగా శరీరం ఎసిడిటికి గురి ఉవుతుంది. దాంతో ఆరోగ్యం ప్రమాదకర స్థితి చేరుకుంటుంది. మట్టితో తయారు చేసిన కుండలోని నీరు తాగడం వల్ల నేచురల్‌గా, ఆల్కలైన్ పొందుతారు. దీనికి ముఖ్య కారణం మట్టిలో ఖనిజ లవనాలకు తోడు మట్టి కుండ నుండి నిత్యం ఆక్సిజన్ కుండలోనికి ప్రసరించడం కారణంగా ఖనిజ లవనాలకు ఆక్సిజన్ తోడై వాటికి జీవం మరింత పెరుగుతుంది. ఫలితంగా కుండలోని నీరు తీసుకుంటే శరీరానికి ఉపయోగపడే మంచి ఆల్కలైన్ నీరు రూపాంతరం చెంది మనకు అందుతుంది. ఇక ఇందులో ఎటువంటి హానికర కెమికల్స్ ఉండవు కాబట్టి, సన్‌స్ట్రోక్ నుండి తప్పించుకోవచ్చు. జలుబు, దగ్గు, అస్మాతో బాధపడే వారికి ఫ్రిజ్ నీటి కంటే మట్టికొండలోని నీరు శ్రేష్టమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శీతోష్ణస్థితులకు అనుగుణంగా మట్టికుండ దాని స్వభావం మారుతుంది. జీర్ణశక్తిని పెంచి, కొవ్వును కూడా నియంత్రిస్తుంది.



### లాభాలు ఆశించినంత రావడం లేదు..

వేసవిలో తప్ప మిగతకాలంలో వ్యాపారం జరగదు. ఇతర కాలంలో పెళ్లిళ్లు, ఇతర కార్యక్రమాలు ఎప్పుడొస్తాయా అని ఎదురు చూసే పరిస్థితి.. మట్టి కుండాలపై ప్రజలకు అవగాహన పెరిగితే అన్ని కాలాల్లో వాడుతారు. స్వయంగా తయారు చేసి విక్రయిస్తం. సైజును బట్టి 150 రూపాయల నుండి 250 రూపాయలు, పెద్దసైజు రంజన్ లైతే 400 వరకు విక్రయిస్తున్నాం. రోజుకు 4 వేల నుండి 5 వేల వరకు వ్యాపారం సాగుతుంది. కొన్ని రంధ్రాలు, రవాణాలో పగిలిపోవడం కారణంగా కొంత నష్టం ఏర్పడుతుంది. మా వృత్తి ఇదే కాబట్టి దీనిని వదులుకోలేము.. నష్టాలు వచ్చినా మా కళను చంపుకోలేము.

**-చంద్రమోహన్**

### ఫ్రిడ్జుల మీద మోజుతో గిరాకి అంతంత మాత్రమే..



ప్రజలకు ఫ్రీడ్జ్‌లపై ఉన్న ద్యాస మట్టికుండలపై ఉండడం లేదు. ఆదరణ కరువు కావడంతో గిరాఖి అంతంత మాత్రంగానే సాగుతుంది. వారం రోజులుగా ఎండ దంచి కొట్టడంతో ఇప్పుడిప్పుడే కొనుక్కు పోతుంద్రు. రోజుకు వేయి రూపాయల గిరాకీ అయితే మా గొప్ప.

**-విమలబాయి**





## ఆగస్టులో దుల్కర్ ఆట

'ఐ యామ్ గేమ్' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు కథానాయకుడు దుల్కర్ సల్మాన్. ఆయన నటించిన ఈ 40వ సినిమాని నహాస్ హిదాయత్ తెరకెక్కించారు. దుల్కర్, జోమ్ వర్గీస్ నిర్మించారు. కయాదు లోహర్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే దీన్ని ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు దుల్కర్ సల్మాన్ వెల్లడించారు. "నేనిప్పటి వరకు చేసిన సినిమాల్లో అత్యంత స్టైలిష్ చిత్రమిది. దీంట్లో దర్శకుడు నహాస్ నన్ను ఓ కొత్త అవతారంలో చూపించారు. ఇందులో నా పాత్రతో పాటు కథా ప్రపంచమంతా చాలా ఆధునికంగా ఉంటుంద"ని తెలియజేశారు. దుల్కర్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఒకేసారి విడుదల కానుంది.



## అషురెడ్డికి నిశ్చితార్థం?

ఆర్థిక వ్యవహారాలు, వివాహానికి సంబంధించి వచ్చిన ఆరోపణలతో ఇటీవల వార్తల్లో నిలిచింది నటి అషురెడ్డి . తాజాగా సోషల్ మీడియాలో నిశ్చితార్థం ఫొటోలు పంచుకోవడం మళ్లీ చర్చకు దారి తీసింది. ఫొటోలు షేర్ చేస్తూ కెమెరా ఎమోజీ తప్ప మరే క్యాప్షన్ పెట్టకపోవడం గమనార్హం. నిజంగానే ఎంగేజ్‌మెంట్ అయిందా? మూవీ షూటింగ్‌లో భాగంగా ఇలా చేశారా? అన్నది తెలియాల్సి ఉంది.

## వైట్ డ్రెస్‌లో రకుల్ సెగలు

అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్ గతంతో పోలిస్తే ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా కనిపిస్తోంది. ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన గ్లామరస్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటూ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.ఇటీవల ఈమె షేర్ చేసిన పలు ఫోటోలు సోషల్ మీడియాలో భారీగా వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తన అందాలతో అభిమానులను ఫిదా చేసింది రకుల్.రీసెంట్‌గా ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వైట్ కలర్ స్టైలిష్ డ్రెస్‌లో దిగిన కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది.ఈ ఫోటోలలో ఆమె తన జుట్టును అందంగా వదిలేసి, చేతికి స్టైలిష్ రింగ్ ధరించడంతో పాటు ఆకర్షణీయమైన ఇయర్ రింగ్స్‌తో మరింత గ్లామరస్‌గా కనిపించింది. ముఖ్యంగా ఈ ఫోటోలలో రకుల్ ఇచ్చిన కొంటె చూపులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి.దాంతో ఈ పిక్స్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇక అభిమానులు కూడా ఈ ఫోటోలపై భారీగా స్పందిస్తున్నారు. "బ్యూటిఫుల్", "గార్జియస్" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



## మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్

**ఆసిఫాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)**

అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర అబ్కారీ - మద్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్ క్లబ్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, ఎస్.పి. నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్, మున్సిపల్ చైర్ పర్సన్ షాహిన్ సుల్తానా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రికి మాట్లాడుతూ జిల్లాలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. బోరిగాం శివారులో నిర్మించిన 2 పడక గదుల ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణానికి మొదటి విడతలు 630 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మొదటి విడతలో రానివారు నిరాశ చెందవలసిన అవసరం లేదని, అర్హత గల వారికి రెండవ విడతలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, రహదారి విస్తరణ, మురుగు కాలువల వ్యవస్థ, సి సి రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న వంతెనల పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొమురం భీం ప్రాజెక్టు ఆనకట్ట పనులు సి డబ్ల్యూ సి నివేదిక రాగానే ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణ అభివృద్ధికి 18 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రాణహిత నదిపై బరాజ్ నిర్మాణం చేపడితే ఈ ప్రాంతానికి సాగునీరు అంది భూములు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణ అభివృద్ధికి అదనంగా నిధులు మంజూరు చేయాలని, పోడు భూములను సాగు చేయకుండా అటవీ అధికారుల అడ్డుపడుతున్న సమస్యను పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమం కోసం సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం 288 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. టి.ఎన్. ప్రకాష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కార్మికుల సంఖ్య పెంచాలి



## ప్రతి పంచాయతీలో కనీసం 150 మంది పనికి రావాలి

**ఆసిఫాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)**

ఉపాధి హామీ పనుల్లో కార్మికుల హాజరు పెంచి, ప్రతి కూలీకి కనీసం రూ.300 వేతనం వచ్చేలా పనులు నిర్వహించాలని డీఆర్‌డీవో దత్తారావు సూచించారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని బూరుగుడ గ్రామపంచాయతీలో కొనసాగుతున్న ఫ్లడ్ డైవర్షన్ డ్రెయిన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడిన ఆయన పంచాయతీలోని ప్రతి కార్మికుడు ఉపాధి హామీ పనులకు హాజరై పూర్తి స్థాయిలో పనిచేయాలని కోరారు. సగటు వేతనం కనీసం రూ.300 వచ్చే విధంగా పనుల ప్రణాళిక ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 150 మంది కార్మికులు పనులకు వచ్చేలా లేబర్ ఇంప్రూవ్‌మెంట్ చర్యలు చేపట్టాలని క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులను ఆదేశించారు. పనుల నాణ్యతతో పాటు కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ సంగీత లచ్చన్న, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## మక్కలు కొనుగోలు చేయాలని

# నిర్మల్ జిల్లాలో రైతుల ధర్నా

**నిర్మల్, మే 8 (ప్రభాత సమాచారం)**

మొక్కజొన్నలు కొనుగోలు చేపట్టాలని నిర్మల్ జిల్లా నర్సాపూర్ జీ మండలం అర్లీ ఎక్స్ రోడ్డు వద్ద నిర్మల్-భైంసా రహదారిపై లోకేశ్వరం మండల రైతులు ఆందోళనకు దిగారు. గత వారం రోజులుగా ఇక్కడి కొనుగోలు కేంద్రంలో మక్కలు కొనడం లేదని, గన్ని బ్యాగులు ఇవ్వడం లేదంటూ రైతులు నిరసనకు దిగారు. కష్టపడి పంటలు పండిస్తే కొనే వారు లేక వర్షాలకు తడిసి ముద్దవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మక్కలు కొనుగోలు చేయాలన్నారు. లేదంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు



**అక్రమ పశువుల రవాణా,**
**చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు**
**అన్ని శాఖల అధికారులచే**
**జిల్లా స్థాయి సమన్వయ సమావేశం**
**ముస్లిం మత పెద్దలు, ఖురేషి వర్గస్తులతో సమావేశం**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)**

రాబోయే బక్రీద్ పండుగ జిల్లాలో ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిష్టమైన ఏర్పాట్లను పూర్తిచేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ గారు అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు, బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, భద్రతా చర్యలు మరియు సిబ్బంది మోహరింపుపై సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసి వధించడం పూర్తిగా నిషేధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాలు మరియు జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అటుకునందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 7 చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సరైన పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదని, వ్యక్తిగత దాడులు లేదా గుంపుల దాడులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, మత పెద్దలు శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా కొనసాగిస్తోందని తెలిపారు. ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. బక్రీద్ పండుగను పరస్పర మతాలను గౌరవించుకుంటూ శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పూర్తి అనుమతులు తీసుకున్న తర్వాతనే పశువులను వధించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, సిఐలు బి సునీల్ కుమార్, నాగరాజు, పనిధర్, ముస్లిం మత పెద్దలు, ఖురేషి వర్గానికి సంబంధించిన వారు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**జన్నారం, మే 8 (ప్రభాత సమాచారం)**

అటవీ శాఖ ఆధ్వర్యంలో ఖానాపూర్ నియోజక వర్గం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి వాహనాల రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ఖానాపూర్ నియోజక వర్గంలోని జన్నారం మండలం ఇందన్ పల్లి, తపాల్ పూర్, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం కొత్తగూడ, నిర్మల్ జిల్లా కడెం మండలం పాండవపూర్ లలో నూతన చెక్ పోస్టులను ప్రారంభించామన్నారు. అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అధికారులు ఈ చెక్ పోస్టులను గతంలో ఏర్పాటు చేసినప్పటికి లోకల్ వాహనాలను మినహాయించాలనే ఉద్దేశంతో ఆ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి నియోజక వర్గంలో రోజు తిరిగే లోకల్ వాహనాలకు మినహాయింపు కలిగించామన్నారు. ఇక నుంచి లోకల్ వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలుగవన్నారు. అధికారులు అటవీ జంతువులు, సంపద పరిరక్షణకు కృషి చేస్తూ ప్రజలకు, వాహనదారులకు అందుబాటులో ఉంటూ రక్షణగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, స్థానికులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి







## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 8 (ప్రభాత సమాచారం)**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని గుడిపేట, సబ్బుపల్లి, గొల్లపల్లి, పెద్దంపేట, దొనబండ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలతతో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో హాజీపూర్ మండలంలో 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు పూర్తి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి తీసుకున్న ధాన్యాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదాములలో నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. లారీలు, అందుబాటులో ఉన్న ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, జిల్లాలో ఇప్పటి వరకు 12 రైస్ మిల్లులు పని చేస్తున్నాయని, 6 గోదాములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సుముఖ గోదాం సామర్థ్యం 35 వేల మెట్రిక్ టన్నులు ఉండగా దాదాపు 50 హమాలీల ద్వారా ధాన్యం దిగుమతి, నిల్వ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గోదాముల సామర్థ్యం, హమాలీల సంఖ్యను పూర్తిగా వినియోగిస్తూ నిల్వలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రోజుకు 15 లారీలు రావాల్సి ఉండగా ప్రస్తుతం 12 లారీల ధాన్యం దిగుమతి అవుతుందని, ఇప్పటి వరకు 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, మాసాంతం వరకు 80 శాతం కొనుగోలు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు నిబంధనల ప్రకారం తప్ప, తాలు, మట్టి గడ్డలు, తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ధ్రువీకరించుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రవాణా వాహనాలను మిల్లులకు తగిన విధంగా కేటాయించి, వరి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం జైపూర్ మండల కేంద్రంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ గోదామును సందర్శించి ధాన్యం నిల్వ చేసే ప్రదేశం, అనుకూల పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, మే 8 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యం నిల్వ విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తుగా అదనపు స్థలాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, గోదాముల లభ్యత, రవాణా సౌకర్యాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని సూచించారు. నిల్వ సామర్థ్యం సరిపోని పక్షంలో ప్రైవేట్ గోదాములు, ఇతర ఖాళీ ప్రదేశాలను గుర్తించి వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు అవసరమైన మేర లారీలు, హమాలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్రాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయాల్లో సరిపడా లైటింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం తూకంలోనూ, రవాణాలోనూ ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యా ప్రగతికి జిల్లాలో
# ప్రణాళికాబద్ధంగా అడుగులు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్, మే 8 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్నతో పాటు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 11 నుండి 17 వరకు చేపట్టనున్న వారాంత కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులకు శంకుస్థాపనలు చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తూ, ఇంటర్మీడియట్ విద్యార్థుల రెమెడియల్ తరగతులు పూర్తి చేసి, పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక రెమెడియల్ తరగతులను ప్రారంభించాలని తెలిపారు. ఏడు రోజుల ప్రణాళికలో భాగంగా పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. "సెలెక్టివ్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్" కింద నియోజకవర్గ స్థాయిలో సర్పంచులకు ప్రత్యేక వర్క్‌షాపులు నిర్వహించి, పాఠశాలల అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా "జయశంకర్ బడిబాట", మెగా టీచర్–పేరెంట్ మీటింగ్, లైబ్రరీ డే, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు "కళావైభవం" పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, వారాంతంలో "విద్యా విజయోత్సవం" ఘనంగా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో విద్యా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారుల మోములో 'నీలి' విప్లవం.. ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం







**ఆదిలాబాద్, మే 8 (ప్రభాత సమాచారం)**

**99 రోజుల ప్రణాళికతో చెంతకు పథకాలు**
**రిమ్స్ సదస్సులో కలెక్టర్ రాజర్షి షా**
**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో ఘనంగా 'రైతు వారోత్సవాలు'**
**చేపల పెంపకంలో ఆధునిక సాంకేతికతతో అధిక దిగుబడులు సాధించాలని పిలుపు.**
**ఉట్నూర్ మత్స్య మార్కెటింగ్ సొసైటీ ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల కార్యాచరణ – ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జిల్లాలో రైతు వారోత్సవాలు అత్యంత ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం రిమ్స్ ఆడిటోరియంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, జిల్లాలోని మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రతి మత్స్యకారుడికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని, కేవలం సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా, చేపల ఉత్పత్తిలో ఆధునిక సాంకేతికతను జోడించడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. చేపల పెరుగుదలకు ఆటంకంగా మారిన చెరువుల్లోని అనవసరపు కలుపు మొక్కల తొలగింపుతో పాటు, చేపలకు సోకే వ్యాధుల నివారణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని, మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చేపల పెంపకంలో తీసుకోవాల్సిన శాస్త్రీయ జాగ్రత్తలు, వ్యాధుల నివారణా చర్యలపై ఈ సందర్భంగా మత్స్యకారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన ఉట్నూర్ మత్స్య మార్కెటింగ్ సొసైటీకి సంబంధించిన ప్రొసిడింగ్‌ను మత్స్య కారులకు కలెక్టర్ అందజేసి, అనతంరం స్టాల్‌లను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి లాయక్ మొహియుద్దీన్, సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ప్రజాప్రతినిధులు, మత్స్య శాఖ అధికారులు, మత్స్యకారులు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.